## 29

# క్రైస్తవుడు మరియు ధర్మశాస్త్రము

## (7:1-14)

ముందుగా గుర్తించినట్టే, రోమా 6 పాపముతో క్రైస్తవుని సంబంధమైయుండగా, రోమా 7లో చట్టముతో క్రైస్తవ సంబంధాన్ని గూర్చి చర్చిస్తుంది. " 'ధర్మశాస్త్రము' లేక 'ఆజ్ఞ' లేక 'వ్రాయబడిన న్యాయ చట్టము' అనేది ఈ అధ్యాయంలోని తొలి 14 వచనాలలో ప్రతి ఒక్క వచనంలోను, 7:1నుండి 8:4వరకు గల లేఖన భాగమంతటిలో 35 సార్లును ప్రస్తావించబడినట్టు" John R. W. Stott వ్రాశాడు.[1] సాధారణమైన చట్టానికి దీన్ని వర్తింపజేయవచ్చును గాని, పౌలు దృష్టి మోషే ధర్మశాస్త్రం మీద కేంద్రీకరింపబడింది (7:7).

ధర్మశాస్త్రము "దేవుని ఉత్కృష్టమైన వరమని" యూదులు భావించారు.[2] రాజైన దావీదు యిలా వ్రాశాడు, "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది అది ప్రాణమును తెప్పరిల్లజేయును యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానమును పుట్టించును" (కీర్తన 19:7). ఏదియెలాగున్నా, రోమీయులకు వ్రాసిన తన పత్రికలో, పౌలు ధర్మశాస్త్రాన్ని గూర్చి ఈ విధమైన ప్రతిపాదనలను చేశాడు:

> ... ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు (3:20ఎ).
>
> ... ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును (4:15ఎ).
>
> ... అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను (5:20ఎ).
>
> మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు (6:14).

దేవుడు ప్రసాదించిన మహా గొప్ప ఈవిని అతడు నిరాకరిస్తున్నట్టు పౌలు యొక్క యూదా పాఠకులకు కన్పించియుండవచ్చు. ధర్మశాస్త్రాన్ని గూర్చి అతడు చేసిన ప్రతిపాదనలను పెద్ద చేసి పౌలు స్పష్టపరచుతున్నాడు. ఆలాగు అతడు అధ్యాయం 7లో చేశాడు.

ఈ పాఠంలో మరోసారి 1నుండి 6 వచనాలవరకు గల కీలక ప్రయోగాలను చూద్దాం. తరువాత 7నుండి 14 వచనాలవరకు మనం దృష్టిని కేంద్రీకరిద్దాం. మూల వాక్యాన్ని వివరించిన మీదట, నేడు క్రైస్తవునికి పాఠాన్ని వర్తింపచేద్దాం.

## మూల వాక్యం మీద యుక్తమైన వ్యాఖ్యలు

**ధర్మశాస్త్రంతో క్రైస్తవునికి ఏ సంబంధముంది?**

"మనుష్యుడు బ్రదికినంత కాలమే ధర్మశాస్త్రమతనిమీద ప్రభుత్వము చేయుచున్నది" అంటూ పౌలు అధ్యాయం 7ను ప్రారంభించాడు (1బి వచనం). ఈ పాయింటును అతడు వివాహంతో ఉదహరించాడు: భర్తగల స్త్రీ భర్త బ్రదికియుండగా అతనికి బద్ధురాలు, కాని అతడు చనిపోతే, ఆమె అతనినుండి "విడిపింపబడి," చట్ట బద్ధంగా మరొకని వివాహం చేసికోవచ్చు (2, 3 వచనాలు). "విడుదల పొంది" అనేది *katargeo* అనే దానినుండి వచ్చింది. Leon Morris యిలా అన్నాడు: *katargeo* అనేది "బలీయమైన పదం సంపూర్ణంగా రద్దు చేయబడిందని అర్థం."[3]

పౌలు ఈ వర్తింపును చేశాడు: "కావున నా సహోదరులారా, మనము దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరముద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" (4 వచనం). ధర్మశాస్త్రంతో మనకు గల సంబంధాన్ని తెలిపే మొదటి ప్రతిపాదన యిది: "మనము క్రీస్తు శరీరము ద్వారా ధర్మశాస్త్ర విషయం" మృతులమైయున్నాం. ఆయన "మరణంలోనికి" "బాప్తిస్మం పొందడానికి మన విశ్వాసం నడిపించినప్పుడు – మరణం సంభవించింది" (6:3).

ధర్మశాస్త్రము విషయమై మృతులు కాక పూర్వం జీవితం ఎలా ఉండిందో దాన్ని గూర్చి పౌలు మాట్లాడాడు: "మనము శరీర సంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రమువలననైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్య సాధకములైయుండెను" (7:5). పాపేచ్ఛలను రేకెత్తించడం ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశం కాదు. పాపాన్ని బయలుపరచి, నిర్వచించడం. మరియు వారి జీవితాల్లోనుండి పాపమును తొలిగించుకునేలా ప్రోత్సహించడం ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశమైయుంది. ఏది కానప్పటికి, ధర్మశాస్త్రంవలన కలిగిన ఒక ఫలితం అది పాపేచ్ఛలను రేపింది. వచనం 8నుండి 13 వరకు, తన హృదయంలో దురాశను ధర్మశాస్త్రం ఎలా రేపిందో ఒక ఉదాహరణను పౌలు యిచ్చాడు.

ధర్మశాస్త్రం పాపాన్ని ఎలా రేపుతుంది? ఇక్కడ పలు సలహాలివ్వబడ్డాయి (అవి ఒకదానిమీద ఒకటి పడినా). మొదట, ధర్మశాస్త్రము పాపమును గుర్తించడానికి పిలుపునిచ్చింది. "నీవు ఏనుగును గూర్చి ఆలోచించ వద్దంటే," నీవు వెంటనే ఏనుగును గూర్చి ఆలోచిస్తావు. ఒకవేళ నీవు ఏనుగును గూర్చి ఆలోచించి రోజులు, వారాలు, సంవత్సరాలే అయ్యుండవచ్చు కూడా. "ఏనుగును గూర్చి ఆలోచించ వద్దని" నేను చెప్పినతోడనే అది నీ మనస్సులోనికి వస్తుంది. పది ఆజ్ఞలను ఒక పోష్టరు మీద లిఖించి పెట్టడాన్ని ఆక్షేపించిన మనిషిని నేనెరుగుదును. "ప్రజల మనస్సులో అది బహు ఎక్కువైన ఆలోచనలను పెడుతుంది" అని అతడన్నాడు.[4] మన కన్నుల యెదుట దేవుని వాక్యాన్ని ఉంచుకొనడంలో విలువుంది (యెహెజ్కేలు 37:20 చూడు), అయితే, "చేయకూడదు" అనే ఆజ్ఞలు కొంతమంది మనస్సుల్లో ఆలోచనలను పెట్టతాయి అనడంలో

ఆ మనిషి రైటే కావచ్చు.

రెండవది, నిషేధము ఏది నిషేధింపబడిందో దానిపై కొంత ఆకర్షణను యివ్వవచ్చు. "దగ్గరకు రావచ్చు" అనే సూచనను చూచినప్పుడు, ఎందుకు "దగ్గరకు రావద్దంటున్నారో" అనే కుతూహలం కలుగుతుంది. హానీ కలుగకుండ దూరంగా ఉంచడం ఆ సూచన యొక్క ఉద్దేశమైయున్నా, ఆ సూచనను దాటి కోరదగినదేదో, అది మనం అనుభవించ కూడదనే ఎవరో కోరుతున్నట్టు మనం ఆలోచించవచ్చు. దీనికి శ్రేష్ఠమైన ఉదాహరణ మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినవద్దనే దేవుని ఆజ్ఞ (ఆదికాండము 2:16, 17; 3:1-5).

మూడవది, ఫలానిది చేయవద్దని మనం చెప్పబడినప్పుడు, అదే విషయాన్ని చేయాలనే మొండి వైఖరి మనలో ఎక్కువమందికి ఉండేదే. అంతకు ముందు ఆలాటి వాంఛ లేకయే పోవచ్చు. నిషేధం జరిగిన వెంటనే ఆలాటిది కలుగుతుంది. ఉదాహరణకు, "తడి పెయింట్. తాకవద్దు." ఆ గుర్తు పెట్టక ముందు, ఆ వస్తువును తాకాలని ఎవరికే ఆలోచన పుట్టకపోవచ్చు; అయితే, ఆ బోర్డు పెట్టిన తరువాత, తాజా పెయింటు మీద వ్రేలి గుర్తులు కన్పించ నారంభించాయి.

చివరిగా, అధికారానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం కొంతమందికి పులకరింపుగా, తమ శక్తిని ప్రదర్శించేదిగా ఉంటుంది. సామెతలలోని వ్యభిచార స్త్రీ యువకులను పాడు చేయడానికి, "దొంగిలించిన నీళ్లు తీపి ..." అని గుస గుసలాడు తుంది (సామెతలు 9:17ఎ). అధికారమనేది లేకుంటే, తిరుగుబాటుదారులే ఉండరు; అందువలన, ఒక విధంగా, అధికారము తిరుగుబాటును "రేపుతుందని" చెప్పవచ్చు.

మానవ స్వభావాలను ఎరిగియుండి, "ధర్మశాస్త్రమువలననైన పాపేచ్ఛలు" అని పౌలు అన్నాడు (రోమా 7:5ఎ). "ఇప్పుడైతే" "ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి" అని అతడన్నాడు (6ఎ వచనం). "విడుదల పొంది" అనే మాట వచనం 2లో స్త్రీ తన భర్త చనిపోయినప్పుడు వివాహ బంధంనుండి "విడుదలపొందిన" దానివంటిదే. పాత బాంధవ్యం "తెంచివేయబడినట్టు" ఆ పదం సూచిస్తుంది.

"ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమని" పౌలు అన్నాడు (6ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). "దేనిచేత నిర్బంధింపబడితిమో" అనేది ధర్మశాస్త్రాన్ని సూచిస్తుంది. "మనమైనను మన పితరులైనను మోయలేని కాడియని" పేతురు ధర్మశాస్త్రాన్ని గూర్చి తెలిపాడు (అపొస్తలుల కార్యములు 15:10). బంధించిన ఆ "కాడి" విషయంలో జనులు ఎప్పుడు ఎలాగు మృతులయ్యారు? వచనం 4 ప్రకారం, క్రీస్తు (సిలువ వేయబడిన) "శరీరముద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" (రోమా 7:4). మన గత పాఠంలో నొక్కి చెప్పినట్టు, అప్పుడు వారు సంఘమను క్రీస్తు పెండ్లి కుమార్తెలో భాగమగునట్లు వారు విడుదల చేయబడ్డారు.

## ధర్మశాస్త్రము చెడ్డదని దీని అర్థమా?

పౌలు చెప్పుతున్నది, ప్రత్యేకించి యూదా పాఠకులను కలతపెట్టుతుందని పౌలుకు బాగా తెలుసు. ధర్మశాస్త్రాన్ని గూర్చి తాను చెప్పినదానిని వివరించి విస్తరింపజేయడానికి

అతడు వేగిరపడుతున్నాడు. మరోసారి ప్రశ్న–జవాబు అనే విధానాన్ని అతడు వాడు తున్నాడు: “కాబట్టి ఏమందుము? ధర్మశాస్త్రము పాపమాయెనా?” (7ఎ వచనం). పాఠకులు పాపము విషయమై చనిపోయినట్టు అధ్యాయం 6 పలుమార్లు చెప్పింది (2, 7, 11 వచనాలు). వారు “ధర్మశాస్త్రము విషయమై మృతులని” అధ్యాయం 7 రెండు సార్లు అన్నది (4, 6 వచనాలు). దీన్నిబట్టి పౌలు “పాపాన్ని,” “ధర్మశాస్త్రాన్ని” సమానం చేస్తున్నాడా? దీనికి అతని సమాధానం చురుకైనది, నొక్కి చెప్పేదైయుంది. “అట్లనరాదు!” (7బి వచనం).

ధర్మశాస్త్రము పాపము కాదు సరిగదా, దానంతట అదే పాపాన్ని పుట్టించదని నొక్కి చెప్పుతూ ముందుకు సాగాడు. అది చేసిందేమంటే, పాపాన్ని బయలుపరచింది. “ధర్మశాస్త్రమువలననే గాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును” (7సి వచనం) అని పౌలు అన్నాడు. “ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది” అని అతడు యింతకు ముందు చెప్పాడు (3:20).

“మనము” అని (7ఎ వచనం) నుండి “నేను” అని (7సి వచనం) మార్పును గమనించు. ఇక్కడనుండి అధ్యాయం అంతమయ్యేవరకు అపొస్తలుడు ఉత్తమ పురుష ఏక వచనాన్ని (“నేను”) అని ఎక్కువసార్లు ఉపయోగించాడు. అతని వ్యాఖ్యలు గాఢంగా వ్యక్తిగతమైనవి.

చెప్పుకోదగినంత వివాదం రోమా 7 మీద లేచింది, అందులో ఎక్కువ వివాదం “నేను” అనే మాట మీద కేంద్రీకృతమయ్యింది. నపుంసకుని ప్రశ్నను చేపట్టి, “పౌలు ఎవరిని గూర్చి మాట్లాడుతున్నాడు? తన్ను గూర్చియా వేరొకని గూర్చియా?” అని మనం అడుగుదాం (అపొస్తలుల కార్యములు 8:34 చూడు). Morris యిలా సూచించాడు, “తాను చెప్పుచున్న సంగతితో పౌలు తన్నుగూర్చి మాట్లాడుతున్నది కాదనడం అసాధ్యం. ఈ ఉత్తరం ఆరంభంనుండి యిలా చేయకపోయినా ఈ అధ్యాయంలో అతడు ప్రథమ పురుష ఏక వచనపు సర్వనామాన్ని వాడుతునే ఉన్నాడు.”[5] పౌలు భాషను వ్యాఖ్యానించే బహు సాధారణమైన, బహు సహజమైన, బహు విదితమైన (తేటతెల్లమైన) విధానం – దానిని అతని వ్యక్తిగతమైన అనుభవానికి సూచించడమే.[6] ఇతర ప్రజలు కూడ అతని మనస్సులో ఉండియుంటారనే అవకాశాన్ని యిది తొలిగించదు. అది అతనికి ఎలా మాదిరియై ఉంటుందో, యితరులకు కూడ అదే మాదిరియైయుంటుంది.

పౌలు తన్నుగూర్చి తాను మాట్లాడుకొంటున్నట్టు ఊహించుతూ, “ధర్మశాస్త్రమువలననే గాని పాపమనగా ఎట్టిదో తనకు తెలియకపోవును” అని చెప్పిన తరువాత, అతడు ఒక ప్రత్యేకమైన ఉదాహరణనిచ్చాడు: “ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పనియెడల ‘దురాశయని ఎట్టిదో నాకు తెలియకపోవును’ ” (7డి వచనం). ఆశింపవద్దనే ఆజ్ఞ పది ఆజ్ఞలలో పదియవది (నిర్గమకాండము 20:17).

రోమా 7:7లోని “ఆశింపవద్దు” అనేది సంయుక్త గ్రీకు పదంనుండి వచ్చింది, దాని అర్థం “వాంఛ” (*epithumia*). క్రొత్త నిబంధనలో అది సాధారణంగా చెడ్డ వాంఛను[7] మామూలుగా సూచిస్తుంది. (“దురాశలు”; రోమా 1:24). F. F. Bruce ప్రకారం, “మానవ ఆత్మలో దేవుడే ఆక్రమించుకొనవలసిన స్థానాన్ని, స్వార్థాన్ని గౌరవించే తీవ్రత

గల వాంఛ బలత్కారంగా ఆక్రమించుకొంటుంది."[8]

నిర్గమకాండమునుండి పౌలు ఆ ఆజ్ఞనంతటిని కోట్ చేయలేదు. అతడు వస్తువులు ఆశించే విషయమై అక్కర చూపలేదు. దేవుని కాకుండ అత్యధికంగా దేనినైనా వాంఛించే సాధారణ భావన విషయమై అతడు అక్కర చూపాడు.

తాను చేస్తున్న వాదంలో ఆశింపవద్దనే ఆజ్ఞ పౌలు ఉద్దేశానికి ఆదర్శంగా కుదిరింది. మొదట, ప్రత్యేకించి ఏకైకంగా హృదయంపై గురిపెట్టిన ఆజ్ఞ అది ఒక్కటే, తక్కిన ఆజ్ఞలు (కనీసం పైపైకి) లోబడవచ్చు కాని యిది ఒక్కటి మాత్రమే వెలుపటికి కార్యములు అక్కరలేనిది.

పైగా, సమస్త పాపమునకు మూలమైన స్వార్థాన్ని అడ్డగించడానికి రూపించబడిన ఆజ్ఞ యిది: ఆశించడమనేది ప్రేమకు వ్యతిరేకమైనదని చెప్పబడింది. ఆశించడం తన్ను కేంద్రంగా చేసికొంటుంది, ప్రేమయైతే "స్వప్రయోజనమును మనస్సులో ఉంచుకొనదు" (1 కొరింథీయులకు 13:5). ఆశించడమనేది పొందాలని ఉద్దేశిస్తుంది, ప్రేమ యివ్వడంలో కేంద్రీకరించబడియుంటుంది (యోహాను 3:16 చూడు).

దీనితోపాటు, ఈ ఆజ్ఞ ఎక్కువ మోసకరమైన పాపాల్లో ఒకటిగా చెప్పబడింది (రోమా 7:11 చూడు). దురాశను గూర్చియు, అది తెచ్చే అపాయాలను గూర్చియు ఉపదేశింపబడే వరకు, అది "సహజము," "సాధారణమనే" తలంపు ఒకనికి కలిగియుండవచ్చు. వస్తువులు (విషయాలు) కావాలని కోరుకొనడం సహజం కాదా?

ఆశింపవద్దనే దాని నిర్వచనాన్ని, స్వభావాన్ని ధర్మశాస్త్రం పౌలుకు బయలుపరచింది; దురాశ పాపముగా గుర్తింపబడింది. ఆశించేలా అది అతని చేసిందా? లేదు. ఖలుడు (దుష్టుడు) ధర్మశాస్త్రం కాదు, పాపం. ఈ పాయింటు విషయంలో పౌలు త్వరగా స్పందించాడు: "అయితే పాపము ఆజ్ఞను హేతువు చేసికొని సకలవిధమైన దురాశలను[9] నాయందు పుట్టించెను" (8ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). "పాపము" దేవునికి లోబడకుండ మనలను ప్రేరేపించే ఏజెంటుగా వ్యక్తీకరించబడింది. అసలైన ఏజెంట్ అపవాదియని మనం గ్రహించగలం (ఎఫెసీయులకు 6:11; 1 పేతురు 5:8), ఇక్కడ పౌలు ఉద్దేశము "ధర్మశాస్త్రానికిని," "పాపానికిని" తారతమ్యం చూపడం (7, 12, 13 వచనాలు). పాపం ఏమి చేస్తుందో అతడు ఈ విధంగా ప్రదర్శించాడు.

ఆశింపవద్దనే ఆజ్ఞ పౌలును ఆశించేలా చేయలేదు, అయితే పాపము "ఆజ్ఞను హేతువుచేసికొని" ఆశించడమనేదాన్ని పుట్టించింది. మనం ఉన్న ఆత్మ సంబంధమైన యుద్ధాన్ని సూచించడానికి పౌలు సైనిక భాషను ఉపయోగిస్తున్నాడు (ఎఫెసీయులకు 6:10–13 చూడు). "హేతువుచేసికొని" అనే పదం *aphorme*నుండి తర్జుమా చేయబడింది, "అది ఆరంభ బిందువును సూచిస్తుంది"; "యుద్ధం జరిగించే ఆధారాన్ని అది చూపుతోంది." "ఆత్మపై దాడి చేయడానికి ధర్మశాస్త్రము పాపానికి ఆధారాన్ని కలిగించిందని" పౌలు రోమా 7:8, 11ల్లో చూపాడు.[10]


"కార్యాచరణకు ఆధారంగా" ధర్మశాస్త్రాన్ని ఉపయోగించుకొని, పాపము పౌలు మీద దాడిచేసి, అతనియందు "సకలవిధమైన దురాశలను" పుట్టించింది – తన పొరుగువాని దగు దానిని ఆశించడం మాత్రమే గాక – అనేక విధములైనవాటిని

ఆశించేలా చేసింది. ఈ విధంగా పాపము తన స్వప్రయోజనాల కొరకు ధర్మశాస్త్రాన్ని ఉపయోగించుకొంటుంది.

పాపం దీన్ని ఎలా చేస్తుంది? ధర్మశాస్త్రము పాపేచ్ఛలను మనలో ఎలా రేపుతుందో గతంలో కొన్ని సలహాలు సూచించాం: పాపానికి శ్రద్ధ చూపేలా అది పిలుపునిచ్చింది; పాపానికి కొంత ఆకర్షణను అది యిచ్చింది; అంతరంగమందున్న తిరుగుబాటు స్వభావానికి అది ఫిర్యాదు చేసింది, "అపాయమైన" పులకరింపుకు అది కొంత ఫిర్యాదు చేసింది. ఆజ్ఞ ఉన్నంత మాత్రానే యిదంతా అనుకోకుండా (ఆటోమేటిక్‌గా) జరుగుతుందని మనం తలంచకూడదు. పాపముల దృశ్యాలకు వెనుక (అపవాది) నిలిచి, ఈ ఫలితాలు వచ్చేలా వాడు ఆజ్ఞను వాడుకుంటాడు. ఉదాహరణకు, సర్పము (సాతాను; 2 కొరింథీ యులకు 11:3) హవ్వ దగ్గరకు వచ్చినప్పుడు, వాడు మొదటిగా దేవుని ఆజ్ఞవైపుకు ఆమె శ్రద్ధను పిలిచాడు (ఆదికాండము 3:1). దేవుడు న్యాయస్థుడు కాడని సూచించాడు, ఆదాము, హవ్వల యొద్దనుండి కోరదగినదేదో దేవుడు దూరం చేస్తున్నట్టు కల్పించాడు (4, 5 వచనాలు). అవిధేయత ఆకర్షణీయంగా ఉన్నట్టు చూపించాడు (5, 6 వచనాలు) తత్ ఫలితంగా తిరుగుబాటు (6 వచనం).

మన ప్రస్తుత మూల వాక్యానికి తిరిగి వద్దాం: "ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము మృతము" (8బి వచనం). "పాపమంటే ఆజ్ఞాతిక్రమం" అయినందున (1 యోహాను 3:4), ధర్మశాస్త్రమే లేకుంటే పాపమే ఉండదు. "లేని చట్టాన్ని ఎవరూ అతిక్రమించలేరు" (రోమా 7:8; NIrV). మరల, ఏదెను తోట మంచి ఉదాహరణయై ఉంది. ఆదాము, హవ్వలకు దేవుడు ఆదేశాలను జారీ చేసేవరకు, సర్పము (సాతాను)కు వారిని శోధించడానికి ఏ విధమైన ఆధారము లేకుండెను గదా.

"ఒకప్పుడు నేను ధర్మశాస్త్రము లేకుండ జీవించుచుంటిని" అంటూ పౌలు కొనసాగిస్తున్నాడు (9ఎ వచనం). పౌలు "ధర్మశాస్త్రం లేకుండా ఎప్పుడు జీవించాడో" వ్యాఖ్యానకర్తలు తికమకపడ్డారు. ఆదాము యొక్క పాపముచే కళంకపడి శిశువులు జన్మించారనే తప్పుడు నమ్మకంతో అనేకమంది ఏకీభవిస్తున్నందున సమస్య వస్తుంది. శిశువులు ఆదాము పాపంచే దోష భరితులు కాలేదని లేఖనానుసారమైన స్థితిని అంగీకరించేవారికి, ఈ లేఖన భాగాన్ని అర్థం చేసికొనే సులభమైన మార్గముంది: అందరు శిశువులవలెనే పౌలు పవిత్రంగాను, పరిశుద్ధంగాను జన్మించాడు (దేవునిపట్ల "సజీవుడుగా"), సంపూర్ణంగా ధర్మశాస్త్రం ఎరుగనివాడై ("ధర్మశాస్త్రం లేకుండ జీవించాడు").





ఆ సమయంలో, పాపం అతనిపట్ల "మృతమయ్యింది" కాని, అతడు "సజీవుడై యున్నాడు."

అటు తరువాత మనం యిలా చదువుతాం, "ఆజ్ఞ వచ్చినప్పుడు" (9బి వచనం). యూదుల పిల్లలందరివలెనే, పౌలు ధర్మశాస్త్రం నేర్పించబడ్డాడు (2 తిమోతి 3:15ఎ

చూడు). అదే సమయంలో, నైతిక జ్ఞానము వృద్ధిపొంది దేవునికి లెక్క చెప్పవలసిన వాడయ్యాడు.

> ... ధర్మశాస్త్రం యొక్క ఆదేశాలను అనుసరించే బాధ్యత వచ్చినప్పుడు యుక్త వయస్సుకు చేరుకుంటాం. [సాధారణంగా 13 ఏండ్ల వయస్సులో] *bar mitzvah* అనే కర్మయందు నిలిచి ప్రస్తుత – దినపు యూదుల బాలురవలె ధర్మశాస్త్రపు కాడిని అతడు అంగీకరించాడు. దానితో "ఆజ్ఞ యొక్క కుమారుడుగా" రూపొందుతాడు.[11]

"ఆజ్ఞ వచ్చినప్పుడు" "పాపమునకు మరల జీవము వచ్చెను; నేనైతే చనిపోతిని" అని పౌలన్నాడు (రోమా 7:9బి, సి). అతడు బాలుడై యున్నప్పుడు, పాపము మృతమైనదిగాను, తాను సజీవుడుగాను ఉన్నాడు; అయితే అతనికి లెక్క చెప్పే వయస్సు వచ్చినప్పుడు, పాపమునకు "ప్రాణం వచ్చింది" (NIV) మరియు అతడు ఆత్మ సంబంధంగా చనిపోయాడు.




"ఆజ్ఞ" "జీవార్థమైనదిగా" ఉద్దేశింపబడింది (10ఎ వచనం; లేవీయకాండము 18:5; రోమా 10:5 చూడు). అయితే పౌలుకు ఆలాటి ఫలితం రాలేదు. అతడు యిలా అన్నాడు, "అప్పుడు జీవార్థమైన ఆజ్ఞ నాకు మరణార్థమైనట్టు [నేను ఆజ్ఞను అనుసరించలేక పోయినప్పుడు] కనబడెను" (7:10).

ఆజ్ఞతో ఏదైన తప్పు ఉందని దీనికి అర్థమా? లేదు, ఆజ్ఞ నిజంగా ఉత్తమమైనది – కాని పాపము (సాతాను) దానిని చెడ్డ ఉద్దేశాలకొరకు ఉపయోగించుకున్నాడు: "ఏలయనగా పాపము ఆజ్ఞను హేతువుచేసికొని నన్ను మోసపుచ్చినది" (11ఎ వచనం). పాపము ఆజ్ఞను "హేతువుచేసికొని" సకలవిధమైన దురాశలను నాయందు పుట్టించెను అని పౌలు వచనం 8లో అన్నాడు. వచనం 11లో అదే పదాన్ని ఉపయోగించి నన్ను మోసగించ దానికి పాపము ఆజ్ఞను ఉపయోగించుకున్నదని అన్నాడు.

"మోసపుచ్చి" అనేది *exapatao* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. "మోసగించు/ప్రొద్దుపుచ్చు" (*apato*) *ek* అనేది దానికి ముందుండి దాన్ని బలపరచుతుంది. "పూర్ణంగా ప్రొద్దుపుచ్చడం, పూర్ణంగా మోసగించడం అన్నట్టు అది సూచిస్తుంది."[12]

"శోధనలో మోసమనే కొంత మూల వస్తువు ఎల్లప్పుడు ఉండనే ఉంటుందని" Morris అభిప్రాయపడ్డాడు.[13] నిజమైన స్వభావానికిని, చిట్టచివరి పరిణామాలను గూర్చి పాపము మోసగించనట్టయితే, పాపం చేయాలని ఎన్నడు ఎవడూ కోరడు. "పాపము అబద్ధ వాగ్దానాలతోను, మోసంతోను నింపబడియున్నట్టు" ఒక వ్యాఖ్యానకర్త గుర్తించాడు:

- ముందటి పర్యాయం కంటె ప్రతిసారి మన వాంఛలను ఎక్కువగా తృప్తిపరచుతానని పాపం వాగ్దానం చేస్తుంది.

- ఎవరికి తెలియకుండ మన చర్యలు దాచిపెట్టబడవచ్చునని పాపము వాగ్దానం చేస్తుంది.
- పర్యవసానాలను గురించి మనం చింతపడనవసరం లేదని పాపం వాగ్దానం చేస్తుంది.
- జ్ఞానము, తెలివి, నవ నాగరికంవంటి ప్రత్యేక ప్రయోజనాలను పాపం వాగ్దానం చేస్తుంది.
- సహకారానికి ప్రతిగా అధికారం, గొప్పతనాన్ని పాపం వాగ్దానం చేస్తుంది.[14]

పౌలు సొంత అనుభవానికి సంబంధించి, పాపము (సాతాను) "మోషే ధర్మశాస్త్రము ననుసరించుటవలన జీవమును నీతియు లభించునని మోసగించి ప్రొద్దుపుచ్చుతుంది" (ఫిలిప్పీయులకు 3:4-7), మరియు "క్రైస్తవులను హింసించుటవలన దేవుని సేవించు తున్నట్టి ఆలోచనలోనికి అతని దించింది (అపొస్తలుల కార్యములు 26:9); నిజానికి అతడు తన్నుతాను ప్రధాన పాపిగా చేసికొంటున్నాడు (1 తిమోతి 1:15)."[15] "పాపము ఆజ్ఞను హేతువుచేసికొని, నన్ను చంపెను" అని పౌలు చెప్పాడు (రోమా 7:11బి). అతన్ని చంపింది పాపమే గాని, ధర్మశాస్త్రం కాదు.

పౌలుచే అవుట్‌లైన్ చేయబడిన అనుక్రమము ఈ క్రింది విధంగా సంగ్రహం చేయవచ్చు: (1) ఒకప్పుడు, (తాను బాలుడైయుండినప్పుడు) అతడు "జీవించియున్నాడు." (2) అతడు ధర్మశాస్త్రాన్ని నేర్చుకున్నప్పుడు, "ఆజ్ఞ వచ్చింది." (3) అతనికి జీవం కొనసాగించడం ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశమైయుంది. (4) ఏదియెలాగున్నా, తన్ను మోసగించడానికి పాపము ధర్మశాస్త్రాన్ని ఉపయోగించుకుంది. (5) పాపముచే మోసగించబడి, అతడు ధర్మశాస్త్రానికి అవిధేయుడయ్యాడు. (6) దానికి ప్రతిఫలము ఆత్మసంబంధమైన మరణం. ఇది పౌలు జీవితంలోని సంభవాల క్రమం - బాధ్యతా యుతమైన వయస్సు వచ్చేవరకు జీవించిన ప్రతి వ్యక్తి జీవితం ఆలాగే ఉంటుంది.

ఈ పరంపర ఆదాము, హవ్వల జీవితాలను ప్రతిబింబింపజేస్తుంది. (1) వారు దేవుని నిషేధం యివ్వబడక ముందు "జీవించియున్నారు." (2) అప్పుడు, "ఆజ్ఞ వచ్చింది": "ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు" (ఆదికాండము 2:16, 17) అని దేవుడు చెప్పాడు. (3) ఆజ్ఞ ఉద్దేశము వారిని కొనసాగించి బ్రదికించడం: వారు దేవునికి లోబడినంత కాలం, వారు జీవ వృక్ష ఫలములను తినవచ్చు. (వారు పాపము చేసినమీదట, అది నిషేధించబడింది [ఆదికాండము 3:21].) (4) ఏదియెలాగున్నా, పాపము (సాతాను) హవ్వను మోసగించ డానికి ఆజ్ఞను ఆధారం చేసికొన్నాడు (3:1-5; 2 కొరింథీయులకు 11:3; 1 తిమోతి 2:14లను చూడు). (5) తత్ ఫలితంగా, ఆదాము, హవ్వలు దేవునికి అవిధేయులయ్యారు (ఆదికాండము 3:6). (6) దానివలన ఆత్మ సంబంధమైనదియు, భౌతికమైనదియునైన మరణాలు వచ్చాయి (3:24; 5:5; యెషయా 59:1, 2 చూడు).

“కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఆజ్ఞ[16] కూడ పరిశుద్ధమైనదియు నీతిగలదియు ఉత్తమమైనదియునై ఉన్నది” అనే తీర్మానానికి పౌలు సిద్ధంగా ఉన్నాడు (రోమా 7:12). 7నుండి 12 వచనాలవరకు, ఎక్కువ ఆలోచన యివ్వకుండ త్వరగా నీవు చదువుకొంటూ వచ్చినట్టయితే, వచనం 12 ఆశ్చర్యంగా నీకు తోచవచ్చు. “కొంచెంసేపు ఆగు! జనులను మోసగించడానికిని, సమస్తమైన దుష్ క్రియలు చేయడానికిని పాపము ధర్మశాస్త్రాన్ని ఉపయోగించుకుందని పౌలు చెప్తుతున్నాడు! ఇప్పుడు, తటాలున ధర్మశాస్త్రం మంచిదని అతడంటున్నాడని” ఒకడు తలంచవచ్చు. 7నుండి 12 వచనాలవరకు పౌలు ధర్మశాస్త్రాన్ని సమర్థిస్తున్నాడనే వాస్తవంనుండి దృష్టిని మళ్లించకు. అతన్ని చంపింది పాపమే గాని ధర్మశాస్త్రం కాదని పౌలు నొక్కి చెప్పాడు (13 వచనం చూడు). అందువలన, “ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఆజ్ఞ కూడ పరిశుద్ధమైనదియు, నీతిగలదియు, ఉత్తమమైనదియునై ఉన్నదని స్థాపించడానికి” అతడు వెనుకాడడం లేదు.

“ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది [*hagios*], ఆజ్ఞ కూడ పరిశుద్ధమైనదే” ఎందుకంటే అవి పరిశుద్ధ దేవునివలన అనుగ్రహింపబడ్డాయి. “ఆజ్ఞ నీతిగలది [*dikaios*]” ఎందుకంటే అది అపరిమితముగా న్యాయమైనది. “ఆజ్ఞ మంచిదియునైయుంది [*agathos*]” ఎందుకంటే మానవాళిని దీవించడానికి అది యివ్వబడింది. వచనం 7లోని ప్రశ్నకు వచనం 12 పౌలు యొక్క నిశ్చయమైన జవాబైయుంది: “ధర్మశాస్త్రము పాపమాయెనా?” లేదు, లేదు, లేదు. అయితే అది “పరిశుద్ధమైనది, నీతిగలది, ఉత్తమమైనది.”

13వ వచనంలో 7నుండి 12 వచనాలకు సంగ్రహముంది. పౌలుకు ఎరుకైన ప్రశ్న జవాబుల రూపంలో ఈ వచనం ఆరంభమౌతుంది: “ఉత్తమమైనది నాకు మరణకరమాయెనా?” ఉత్తమమైనది [ఆజ్ఞ], అది [ఆత్మ సంబంధమైన] మరణమును కలిగించెనా? (13ఎ వచనం). మరల, ఆలాటి సలహా సహితం అతని దిగ్భ్రమపరచింది: “అట్లనరాదు!” (13బి వచనం).

నిజమైన శత్రువు ధర్మశాస్త్రం కాదు, “గాని అది పాపమే” (13సి వచనం). ధర్మశాస్త్రం చేసిందేమంటే, అది పాపాన్ని ఎత్తి చూపి తన నిజ స్వరూపాన్ని బయట పెట్టింది: “... పాపము [ఆజ్ఞ] ఉత్తమమైనదాని మూలముగా నాకు [ఆత్మ సంబంధమైన] మరణము కలుగజేయుచు, పాపము పాపమైనట్టు అగుపడు నిమిత్తము, అనగా పాపము ఆజ్ఞ మూలముగా అత్యధిక పాపమగు నిమిత్తము, అది నాకు మరణకరమాయెను” (13డి వచనం). దీన్ని సామాన్యమైన మాటల్లో చెప్తుతాను. పాపమనేది నిజంగా ఎంత “ఘోర పాపమో” జనులు చూచి గ్రహించునట్లు ధర్మశాస్త్రమును, దాని ఆజ్ఞలును యివ్వబడ్డాయి.

పాపము ఎంతటి పాప భూయిష్టమైయుంది? అది ఎంతగా పాప భూయిష్టమైన, దుర్మార్గమైన, దయ్యపు సంబంధమైనదంటే, అది పరిశుద్ధమైన, నీతిగల, ఉత్తమమైన ధర్మశాస్త్రాన్ని తీసికొని, అపవిత్రమైన, అవినీతియైన, దుష్టమైన ఉద్దేశాలకు ఉపయోగించ గలదు. William Barclay యిలా రాశాడు,

> నాణ్యమైన దానిని తీసికొని దుష్టత్వపు ఆయుధముగా మార్చగలదనే వాస్తవమందు పాపము యొక్క భయంకరత్వం ఎంతగానో చూపబడింది. పాపం చేసే పని అది, ప్రేమలో ఉండే సౌందర్యాన్ని తీసికొని కామంగా దాన్ని మార్చగలదు. స్వాతంత్ర్యం కొరకైన ఘనమైన వాంఛను తీసికొని ధనము, అధికారమనే మోహానికి అది త్రిప్పగలదు. అతి మనోహరమైనవాటిని తీసికొని, కలుషితపు తాకుడుతో వాటిని కళంకమైనట్టు చేయగలదు.[17]

దేవుని అత్యధికమైన మంచితనమేమంటే, కీడును తీసికొని ఆయన మంచికొరకు దాన్ని ఉపయోగించడం (ఆదికాండము 50:20 చూడు), అత్యధికమైన పాపము యొక్క సంపూర్ణత్వం మంచిని తీసికొని చెడుగా వినియోగించవచ్చు.

## ధర్మశాస్త్రము సమస్య కాకుంటే, సమస్య ఏది?

మానవాళి యొక్క సమస్యకు మూలం ధర్మశాస్త్రం కాదని పౌలు మొండికి తిరిగాడు. ఇది నిజమని వచనం 14లో అతడు తిరిగి వక్కాణించాడు: "ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైనదని యెరుగుదుము" (14ఎ వచనం). అతడు తాత్కాలికంగా, ఉత్తమ పురుష బహు వచనానికి మార్చాడు ("మనము") ధర్మశాస్త్రం మీద అత్యంత అభిమానం గలవారితో తన్ను ఒకనిగా చేసికొన్నాడు. ధర్మశాస్త్రం ఆత్మ సంబంధమైనది (*pneumatikos*) ఎందుకంటే దానికి మూలము దేవుడు ఆత్మయైయున్నాడు (*Pneuma*) (2 పేతురు 1:21 చూడు).

ధర్మశాస్త్రాన్ని గూర్చి పౌలు ఏమి చెప్పాడో, అది అతడు తన్నుగూర్చి చెప్పుకోలేదు: "అయితే నేను పాపమునకు [*sarkinos*] అమ్మబడి శరీర సంబంధినైయున్నాను" (రోమా 7:14బి; నొక్కి చెప్పింది నాది). 14వ వచనాన్ని మనం తరువాత పాఠంలో చర్చించుదాం, అయితే పౌలు పాయింటును నొక్కి చెప్పడానికి అది యిక్కడ వాడబడింది. సమస్య ధర్మశాస్త్రానిది కాదు, తన సొంతమైనదే. ధర్మశాస్త్రము యొక్క ఆజ్ఞలు పరిశుద్ధమైనవి, నీతిగలవి, ఉత్తమమైనవి – కాని వాటిని అతడు పరిపూర్ణంగా అనుసరించలేకపోయాడు, ధర్మశాస్త్రాన్ని అతిక్రమించిన పాపిగా ధర్మశాస్త్రం అతనికి శిక్ష విధించవలసియుంది.

ఆయిల్ పెయింటింగ్ క్లాసులో నీవున్నావనుకో.[18] చిత్రలేఖనం – ఒక గొప్ప చిత్రం – క్లాసు ముందు ఉంచబడింది, దానికి నకిలీ తీయమని నీవు చెప్పబడ్డావు. నీవు రంగులను కలిపి నీకియ్యబడిన గుడ్డమీద వేస్తున్నావు. నీ పెయింటింగ్ విషయంలో కృషి చేస్తున్నావు. నీ సామర్థ్యంమేరకు చేశావు. దేన్ని నకిలీ తీయజూచావో దానికిని, నీవు వేసినదానికిని పోలికయే లేదు. దీన్నిబట్టి ఆ గొప్ప చిత్రం లోపమైనదైనట్టు నీవు భావిస్తావా? లేదు, సమస్య నీతో ఉంది, పరిమితియైన నీ సామర్థ్యంతో ఉంది.

ఆలాగే, తన పరిశుద్ధత, నీతి, మంచితనమంతటితో ధర్మశాస్త్రం పౌలు యెదుట నిలబెట్టబడింది – పౌలు "దాన్ని నకిలీ చేయ" చెప్పబడ్డాడు (దాని కట్టడలకు లోబడమని). అతడు తన సామర్థ్యంమేరకు ప్రయత్నించాడు, అయినా అతడెంతో లోటుపడియున్నాడు. తప్పు ధర్మశాస్త్రంలో లేదు, కాని పౌలు యొక్క చాలనితనంలోనే ఉంది.

ధర్మశాస్త్రం క్రింద పౌలు యొక్క పెనుగులాటను గూర్చియు – తన సొంతమైన ప్రయాసలవలన ఏది సరియైనదో దాన్ని చేయాలనే అతని ప్రయత్నాలు భంగపడినట్టు ఆ అధ్యాయంలో మిగిలిన భాగం డీల్ చేస్తుంది. ఈ నిరుత్సాహము వచనం 24లో వ్యక్తపరచబడింది: "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును?" తరువాత, ఈ క్రింది వచనంలో తన సొంత ప్రశ్నకు అతడు జవాబిస్తున్నాడు: "మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను!" (25ఎ వచనం).

## మూల వాక్యంనుండి అభ్యాస సంబంధమైన తీర్మానాలు

రోమా 7లోని ముగింపు వచనాలను తరువాత పాఠంలో చదువుదాం: అయితే యిప్పుడు, క్రైస్తవుడు, చట్టము అనేదానికి సంబంధించి, 1నుండి 14 వచనాలవరకు తిరిగి చూచి అభ్యాస సంబంధమైన విషయాలను చెప్పుతాను.

ప్రాథమికంగా మోషే ధర్మశాస్త్రము పౌలు మనస్సులో ఉన్నట్టు గుర్తుంచుకో (7 వచనం చూడు);[19] కాని, మామూలుగా, వర్తింపు మోషే ధర్మశాస్త్రంకంటెను విశాలంగా చేయవలసియుంటుంది. మన మూల వాక్యంలో, "law" అనేదానికి వాడే గ్రీకు పదానికి కొన్నిసార్లు definite article తగిలిస్తాడు (7 [రెండుసార్లు], 12, 14 వచనాలు)[20] మరికొన్నిసార్లు అది లేకుండ (7–9 వచనాలు). అందువలన, మోషే ధర్మశాస్త్రము మరియు సాధారణ చట్టము రెండింటిని ఆలోచన చేద్దాం.

### ధర్మశాస్త్రం చెడ్డది కాదు.

ధర్మశాస్త్రము (చట్టం) తనంతట తానే చెడ్డదేమీ కాదు. చట్టము, ధర్మశాస్త్రం గురించి గత అధ్యాయంలో పౌలు మాట్లాడినదాన్ని బట్టి చట్టం చెడ్డదనే భావన ఒకడు కలిగి ఉండవచ్చు. ధర్మశాస్త్రము ఉత్తమమైనదని అతడు అధ్యాయం 7లో అన్నాడు (12 వచనం). అది పాపం కాదు; గాని పాపాన్ని బయలుపరచింది (7 వచనం).

గుండెకు శస్త్ర చికిత్స చేయాలని ఒక వైద్యుడు ఒక రోగికి చెప్పినప్పుడు, రోగి యొక్క ఆరోగ్య సమస్యకు వైద్యుడు బాధ్యుడైయుంటాడా? ప్రకాశమానమైన వెలుగు మురికిని, చిందరవందరగా పడిన వస్తువులను చూపించితే, ఆ వెలుగు వాటిని అలా చేసింది అనడం సరియా? బరువు తూచే యంత్రం మీద నేను నిలబడ్డాను, నేను ఉండ వలసిన దానికంటే ఎక్కువైన బరువును అది చూపింది, అది ఎక్కువ బరువు నేనున్నట్టు చూపితే, అది తూచేదాని తప్పు ఔతుందా? మన మూల వాక్యంలో, ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశం పాపాన్ని బయలుపరచడం పాపానికి ధర్మశాస్త్రము బాధ్యురాలైయుండదు.

### మనకు చట్టం అవసరం.

పాపపు సమస్యకు పరిష్కారం పాపాన్ని బయటపెట్టే చట్టాన్ని ఎత్తివేయడమేనని కొందరు సలహా యిచ్చారు. మనిషి గుండెలోని జబ్బును కనిపెట్టడానికి వైద్యుడు లేకుంటే, అది అతని బాగుచేస్తుందా? మురికిని చిందరవందరని చూపించే వెలుగు

లేకుంటే, మురికి లేకుండా పోతుందా? లోకంలో ఉన్న బరువు తూచేవాటినన్నిటిని తొలిగించితే, అది నీ బరువు సమస్యను పరిష్కరించుతుందా?

మన మూల వాక్యంలో మనకు చట్టం అవసరమని పౌలు స్థాపించుతున్నాడు. మొత్తంమీద మనకు చట్టం అవసరం. Richard Rogers యిలా రాశాడు, “చట్టం కొరకు మనము కృతజ్ఞత కలిగియుండాలి ఎందుకంటే అది జీవితాన్ని క్రమపరచుతుంది.”[21] చట్టం లేకుంటే, అరాచకము, సంక్షోభము కలుగుతుంది. చట్టంలేని సమాజం తన్నుతాను నాశనం చేసికొనే సమాజమైయుంది. అన్నిటికి పైన, మనకు దేవుని చట్టం కావాలి. దేవుని చట్టం (1) చట్ట మిచ్చిన ఆయన స్వభావాన్ని, శీలాన్ని అది బయలుపరచుతుంది, (2) మన జీవితాలకు ఉద్దేశాన్ని, అర్థాన్ని అది యిస్తుంది, (3) నడువవలసిన మార్గాన్ని అది చూపుతూ ఆ మార్గంలో నిలువ ప్రోత్సహిస్తుంది, మరియు (4) విధేయతకు బహుమానాలు, అవిధేయతకు శిక్షలను అది అవుట్‌లైన్ చేస్తుంది.

పరిమితుల్లో ఉంచు చట్టం యొక్క స్వభావంపై అనేకమంది తిరుగుబాటు చేస్తారు, కాని దేవుని చట్టాలు మనలను కాపాడడానికి అనుగ్రహించబడ్డాయి. నేను వ్యవసాయ భూమిలో ఎదుగుతుండినప్పుడు మా కుటుంబం జంతువుల కొరకు కంచెవేసింది. ఆవుదూడ రోడ్డుమీదికి వెళ్లి కారుచేత గుద్దించుకోబడకుండునట్టు కంచె దాన్ని ఆపగలదు. ఆల్ఫాల్ఫా పొలంలోబడి అమితంగా మేసి తీవ్రమైన జబ్బు తెచ్చుకోకుండ ఆవుని ఆ కంచె ఆపవచ్చు. కొన్ని జంతువులైతే హద్దుల్లో ఉండ నిరాకరిస్తాయి, అవి కంచెలను కూడా ఎగిరి దూకిన సమయాలున్నాయి. ఒకటికంటె ఎక్కువ సందర్భాల్లో, దాని ప్రాణాన్ని కాపాడే ప్రయత్నంలో మా నాయన ఆవు లేక గుర్రం యొక్క కడుపు లోనికి కత్తి విసిరిన సంఘటనను చూచాను.

దేవుని చట్టాలు మంచివి, అవసరమైనవి. అవి మనకు సహాయం చేయడానికిని, కాపాడడానికిని అవసరమైనవి.

### మనం మోషే ధర్మశాస్త్రంచేత బంధింపబడియుండలేదా.

“మనకు చట్టం అవసరం” అని నేనన్నప్పుడు, నా మనస్సులో ఏ చట్టం ఉందో తేటపరచవలసియుంది. మోషే ధర్మశాస్త్రంచేత ఎవరును బంధింపబడియుండలేదని మన మూల వాక్యము తేటపరచుతోంది.[22] గలతీ పత్రికలో ధర్మశాస్త్రానికి తాత్కాలిక ఉద్దేశం ఉన్నట్టును, దానిని అది నెరవేర్చినట్టును పౌలు వివరించాడు (3:19, 23–25లను చూడు). రోమా పత్రికలో అతని ప్రాథమిక విధానం వ్యత్యాసమయ్యింది: ధర్మశాస్త్రము రక్షించలేదనే వాస్తవాన్ని అతడు నొక్కి పలుకుతున్నాడు (రోమా 3:20ఎ). అదే సమయంలో, క్రీస్తు మరణంనుండి జనులు యికను ఏ మాత్రము మోషే ధర్మశాస్త్రముచే బంధింపబడలేదని చెప్పడానికి అతడు వెనుకాడలేదు.

రోమా 7 మొదటి భాగంవైపు మరోసారి చూడు. “కావున నా సహోదరులారా, … మీరును ఆయన (సిలువవేయబడిన) శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి” (4ఎ వచనం). మరల అతడిలా అన్నాడు, “ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి” (6ఎ

వచనం). యూదులతో చేయబడిన దేవుని నిబంధన నెరవేర్చబడి, తీసివేయబడి ఉన్నదనే వాస్తవానికి సంబంధించిన యితర క్రొత్త నిబంధన లేఖన భాగములతో యిచ్చటి అతని ఉపదేశము సమ్మతిగలదైయుంది (కొలొస్సయులకు 2:14; ఎఫెసీయులకు 2:14, 15; హెబ్రీయులకు 7:11–22; 8:7–13; 9:1; 10:9, 10లను చూడు).

ధర్మశాస్త్రమందలి సామాజిక విధులు రద్దు చేయబడ్డాయని, ధర్మశాస్త్రం యొక్క నైతిక సూత్రాలు యింకను బద్దులను చేస్తున్నాయని కొన్నిసార్లు సలహా యివ్వబడింది. "సామాజిక, కర్మకాండకు సంబంధించినదియు, నైతిక ధర్మశాస్త్రమనే కాలం గౌరవించిన వ్యత్యాసం" "ప్రశ్నించదగినదై ఉంది" అని Douglas J. Moo అన్నాడు, "నిశ్చయంగా యూదులు ధర్మశాస్త్రాన్ని ఈ విధంగా విభజించలేదు క్రొత్త నిబంధననుండి ఆది క్రైస్తవులు అలా చేసినట్టు రుజువు లేదు."[23] సామాజిక/నైతిక అనే ప్రాథమిక వ్యత్యాసం అపార్థం చేయబడే అంశమౌతుంది. ఉదాహరణకు, పది ఆజ్ఞలు నైతిక ధర్మశాస్త్రానికి కేంద్రమై ఉన్నదంటే, ఏడవ దినపు విశ్రాంతి యింకా అమలులో ఉందని వాదిస్తారు (నిర్గమకాండము 20:8–11 చూడు). ధర్మశాస్త్రం యివ్వక ముందే నైతిక సూత్రాలు ఉన్నాయని ఆలోచించడం శ్రేష్ఠం (ఉదాహరణకు, ఆదికాండము 9:6 చూడు). ఆలాటి సూత్రాలు మొదట మోషే ధర్మశాస్త్రంలోనికి చేర్చబడ్డాయి, తరువాత క్రొత్త నిబంధనలో చేర్చబడ్డాయి.

రోమా 15:4లో పౌలు యిలా అన్నాడు, "ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి." మనం ఆ లేఖన భాగము చదివేటప్పుడు, క్రైస్తవులు పాత నిబంధనను ఎలా ఉపయోగించాలో చర్చించుతాను. క్రొత్త నిబంధన నైతిక సూత్రాలు పాత నిబంధనలో నిర్వచింపబడి ప్రదర్శింపబడినట్లు చూడడంలో మన గ్రహింపుకు సహాయపడతాయి.

**మనమింకను చట్టమునకు బద్ధులమే.**

చట్టం మీద పౌలు యొక్క ఉపదేశాన్ని ఉద్దేశింపబడిన దానికంటెను ముందుకు తీసికొనిపోతారు. "మనము మోషే ధర్మశాస్త్రంనుండి విడుదల పొందడం మాత్రమే కాదు, మనము మత సంబంధమైన ఏ చట్టంనుండియైనను విడుదల పొందినవారమై ఉన్నామని" అంటారు. చట్టము/క్రియలు అనే నియమం క్రింద మనము లేమనే మాట నిజమైయున్నా, మనము లోబడునట్టుగా దేవుడు మనకు ఏ కట్టడలు నియమించలేదని గాని, లేక ఆయన చట్టాలకు మనం లోబరచబడలేదని గాని దీని అర్థం కాదు.

"చట్టము" (కట్టడ) అనే మాటకు నేడు కొందరు అయిష్టంగా ఉంటారు. అయితే పౌలు మరియు యితర క్రొత్త నిబంధన లేఖకులు ఈ పదాన్ని వాడడానికి వెనుకాడలేదు (1 కొరింథీయులకు 9:21; గలతీయులకు 6:2; యాకోబు 1:25 చూడు). పైగా, "ఆజ్ఞలకు లోబడడమనే" ఐడియా కొందరికి నచ్చదు; "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలు గైకొందురు" అని ప్రభువైన యేసు అన్నారు (యోహాను 14:15). "దేవుని ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యము" అని పౌలు కొరింథీయులకు జ్ఞాపకం చేశాడు

(1 కొరింథీయులకు 7:19బి). యోహాను తన మొదటి పత్రిక వ్రాయడంలోని ఉద్దేశం – (కట్టడలు/ఆజ్ఞలు గైకొనడం ప్రాముఖ్యం కాదనే) (antinomianism) సిద్ధాంతాన్ని ఖండించడమే (1 యోహాను 2:3, 4; 3:22, 24; 5:2, 3లను చూడు).

మనము లోబడవలసిన నియమాలు క్రొత్త నిబంధనయందు కన్పిస్తాయి. ఈ క్రొత్త నిబంధనే యిర్మీయాచే ప్రవచింపబడింది (యిర్మీయా 31:31–34; హెబ్రీయులకు 8:7–13 చూడు), ఈ క్రొత్త నిబంధన క్రీస్తు సిలువపై మరణించడంతో అమలులోనికి వచ్చింది (హెబ్రీయులకు 9:16, 17 చూడు).

**చట్టము మనలను రక్షించదు, రక్షించనేరదు.**

క్రొత్త నిబంధనలో కన్పించే నియమాలకు మనం బద్ధులం. అయితే ఏ చట్టము – క్రొత్త నిబంధన నియమమే అయినా సరే – మనలను రక్షించదని మనం గ్రహించాలి. రక్షించడమనేది చట్టం యొక్క స్వభావంలో లేదు. చట్టం పాపాన్ని నిర్వచించగలదు కాని అది పాపాన్ని తీసివేయలేదు. అది పాపాన్ని బయలుపరచుతుందే గాని, అది పాపమునకు పరిహారము యివ్వలేదు. అది పాపానికి శిక్ష విధిస్తుందే గాని, పాపిని ఓదార్చలేదు. మరల, వెలుగు యొక్క ఉదాహరణను గూర్చి ఆలోచించు: చట్టము యొక్క వెలుగు మన జీవితంలోని పగుళ్లను బయటపెట్టుతుందే గాని సందులను అది పూడ్చలేదు. జీవితపు చీకటి మూలలలో దాగియున్న చట్టపు వెలుగు చూపుతుందే గాని, దాని మురికిని తీసివేయలేదు.[24]

మన పాప స్థితిని ఎరుగునట్లు చట్టము చేసియు దోషము తొలిగించలేనిదైనందున, మానవాళికి దేవుడు చట్టాన్ని నియమించడంలో మరొక ఉద్దేశాన్ని మనం చేర్చవచ్చు: జనులు రక్షణ కొరకు వేరొక చోట చూచునట్లు – ప్రత్యేకించి, ఆయన కృప కొరకైన మన అవసరతను నిరాశగా చూచునట్టు చేస్తుంది. క్రీస్తునొద్దకు ప్రజలను నడిపించడానికి మోషే ధర్మశాస్త్రమియ్యబడినట్టు పౌలు తెలిపాడు (గలతీయులకు 3:24 చూడు). ఒక విధంగా, దేవుడు అనుగ్రహించిన సమస్త చట్టము ఆత్మలను యేసువైపు చూపుతాయి.

## ముగింపు

తరువాత మన రెండు పాఠాలలో, రోమా 7 గురించి యింకా ఎక్కువగా చెప్పవలసి ఉంటుంది. కొన్ని ప్రశ్నలతో ఈ పాఠాన్ని ముగించుదాం:

- నీ జీవిత దశను చూపడానికి నియమావళి అనుగ్రహించునంతగా దేవుడు నీయందు అక్కర కనుపరచాడన్న వాస్తవాన్ని నీవు అభినందిస్తున్నావా?
- క్రొత్త నిబంధన క్రిందనే గాని, మోషే ధర్మశాస్త్రం క్రింద నేడు మనము లేమని నీవు గ్రహించావా?
- కేవలం చట్టాలకు లోబడినందుననే నీవు రక్షింపబడనేరవనియు, దేవుని కృపవలననే మనం రక్షింపబడాలని నీ మనస్సులో స్పష్టంగా

ఉందా?

- దేవుని కృపను సద్వినియోగం చేసికొనడానికి ఏమి చేయాలని యేసు చెప్పారో నీకు అర్థమయ్యిందా (యోహాను 3:16; లూకా 13:3; మత్తయి 10:32; మార్కు 16:15, 16; యోహాను 14:15)?
- చేయాలని యేసు కోరిన దాన్ని నీవు చేశావా?

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

పాపము ఆదామును ఎలా చంపిందో, పాపము పౌలును ఎలా చంపిందో, పాపం నిన్ను ఎలా చంపిందో నీవొక చార్టు తయారు చేయవచ్చు. ఈ పాఠాన్ని వర్తింపజేయడానికి వేరొక మార్గముంది: "చట్టము యొక్క స్వభావం హెచ్చించబడింది"; "చట్టము యొక్క ఉద్దేశం వివరించబడింది"; "చట్టము యొక్క బలహీనత ప్రదర్శించబడింది."[25]

---

సూచనలు

[1]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World*, The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 189. [2]James R. Edwards, *Romans*, New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1992), 186. [3]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 271. [4]Adapted from F. F. Bruce, *The Letter of Paul to the Romans*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 121. [5]Morris, 277. [6]ఇక్కడ సమస్య తరువాత పాఠంలో చర్చించబడుతుంది. [7]ఆంగ్ల పదాలు "desire" and "desires" అనేవి రోమా పత్రికలో 9:18; 10:1లో కన్పిస్తాయి. ఈ పదాలు మంచి కోర్కెలను సూచిస్తాయి. వేరే గ్రీకు పదనుండి తర్జుమా చేయబడ్డాయి. [8]Bruce, 140. [9]ఇక్కడ KJVలో "concupiscence" అని ఉంది. ఈ పదం నేడు అరుదుగా వాడబడుతుంది. దీనికి అర్థం, "బలీయమైన కోర్కె" లేక "lust." The NKJVలో "evil desire" అని ఉంది. [10]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 440.

[11]Richard A. Batey, *The Letter of Paul to the Romans*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 94. [12]Vine, 151. [13]Morris, 283, "సర్వ లోకమును మోసపుచ్చువాడుగా" అపవాది ప్రకటన 12లో గుర్తించబడ్డాడు (9 వచనం; 2 కొరింథీయులకు 2:11; 11:14; ఎఫెసీయులకు 6:11 చూడు). [14]Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans*, Life Application Bible Commentary (Wheaton, Ill.: Tyndale House Publishers, 1992), 138. Similar points are made in William Barclay, *The Letter to the Romans*, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 96. [15]J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans* (Cincinnati: Standard Publishing, n.d.), 353. [16]పౌలు "ధర్మశాస్త్రము" మరియు "ఆజ్ఞ" అనేవాటిని పర్యాయ పదాలుగా వాడినట్టున్నాడు. ఏదైనా వ్యత్యాసం చేయబడాలంటే, "ధర్మశాస్త్రమేమో" మొత్తంగాను, "ఆజ్ఞ" అనేది ధర్మశాస్త్రంలో

భాగంగాను చేయవలసియుంటుంది. [17]Barclay, 97. [18]నీవు ఉన్న నాగరికతకు దీన్ని వాడుకో. [19]వచనాలు 7నుండి 13వరకు గల సందర్భంలో, "ఆజ్ఞ" అనేది ప్రత్యేకంగా ఆశింపవద్దు అనే ఆజ్ఞనే సూచిస్తుంది. [20]"ఆజ్ఞ" అనే పదం అర్థం – "చట్టం" గ్రీకులో ఎల్లప్పుడు definite article కలిసియుంది (8, 9, 10, 11, 12, 13 వచనాలు).

[21]Richard Rogers, *Paid in Full: A Commentary on Romans* (Lubbock, Tex.: Sunset Institute Press, 2002), 101. [22]యూదా మతంలో చేరని అన్యజనులు పాత నిబంధన కాలంలోనైనా సరే ధర్మశాస్త్రముచేత కట్టబడినవారు కారు. [23]Douglas J. Moo, *Romans*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 223. [24]Adapted from Charles R. Swindoll, *The Grace Awakening* (Fullerton, Calif.: Insight for Living, 1990), 15; D. Stuart Briscoe, *Mastering the New Testament: Romans*, The Communicator's Commentary Series (Dallas: Word Publishing, 1982), 148. [25]Adapted from Larry Deason, "*The Righteousness of God*": An In-depth Study of Romans, rev. (Clifton Park, N.Y.: Life Communications, 1989), 189.